# నర్సుల ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**విజయనగర్‌కాలనీ:** సౌదీ అరేబియాలోని పేరెన్నికగన్న ఆసుపత్రిలో నర్సులుగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లి. మేనేజింగ్ డైరెక్టర్ కేవై నాయక్ తెలిపారు. బీఎస్సీ (నర్సింగ్) తోపాటు డయాలసిస్‌లో రెండు సంవత్సరాల అనుభవమున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. 100 నర్సు ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలకు 15వ తేదీ లోపు అభ్యర్థులు తమ దరఖాస్తుల్ని సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు విజయనగర్ కాలనీలోని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం పక్కన ఉన్న టాంకాం కార్యాలయంలో లేదా 040-23342040 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చుని ఆయన తెలిపారు.